| అపొస్తలుల కార్యములు 10వ అధ్యాయము | | Acts 10 |
|---|---|---|
| ఇటలీ పటాలమనబడిన పటాలములో శతాధిపతియైన కొర్నేలీ అను భక్తిపరుడొకడు కైసరయలో ఉండెను. | 1 | There was a certain man in Caesarea called Cornelius, a centurion of the band called the Italian band, |
| అతడు తన ఇంటి వారందరితో కూడా దేవుని యందు భయభక్తులు గలవాడైయుండి, ప్రజలకు బహు దానము చేయుచు ఎల్లప్పుడు దేవునికి ప్రార్థన చేయువాడు. | 2 | A devout man, and one that feared God with all his house, which gave much alms to the people, and prayed to God alway. |
| పగలు ఇంచుమించు మూడు గంటల వేళ దేవుని దూత అతని యొద్దకు వచ్చి - కొర్నేలీ, అని పిలుచుట దర్శనమందు తేటగా అతనికి కనబడెను. | 3 | He saw in a vision evidently about the ninth hour of the day an angel of God coming in to him, and saying unto him, Cornelius. |
| అతడు దూత వైపు తేరి చూచి భయపడి - ప్రభువా ఏమని అడిగెను. అందుకు దూత - నీ ప్రార్థనలును నీ ధర్మకార్య ములును దేవుని సన్నిధికి జ్ఞాపకార్థముగా చేరినవి - | 4 | And when he looked on him, he was afraid, and said, What is it, Lord? And he said unto him, Thy prayers and thine alms are come up for a memorial before God. |
| ఇప్పుడు నీవు యొప్పేకు మనుష్యులను పంపి పేతురు అను మారుపేరుగల సీమోనును పిలిపించుము. | 5 | And now send men to Joppa, and call for one Simon, whose surname is Peter: |
| అతడు సముద్రపు దరినున్న సీమోనను ఒక చర్మకారుని ఇంట దిగియున్నాడని అతనితో చెప్పెను. - | 6 | He lodgeth with one Simon a tanner, whose house is by the sea side: he shall tell thee what thou oughtest to do. |
| అతనితో మాటలాడిన దూత వెళ్లిన పిమ్మట అతడు తన యింట పనివారిలో ఇద్దరిని, తన యొద్ద ఎల్లప్పుడు కనిపెట్టు కొని యుండు వారిలో భక్తి పరుడగు ఒక సైనికుని పిలిచి- | 7 | And when the angel which spake unto Cornelius was departed, he called two of his household servants, and a devout soldier of them that waited on him continually; |
| వారికి ఈ సంగతులన్నియు వివరించి వారిని యొప్పేకు | 8 | And when he had declared all these things unto them, he sent them to Joppa. |
| పంపెను. మరునాడు వారు ప్రయాణమై పోయి పట్టణము నకు సమీపించినప్పుడు పగలు ఇంచుమించు పన్నెండు గంటలకు పేతురు ప్రార్థన చేయుటకు మిద్దె మీదకెక్కెను. | 9 | On the morrow, as they went on their journey, and drew nigh unto the city, Peter went up upon the housetop to **pray** about the sixth hour: Gen 24:63, Dan 6:10, Mark 1:35, Luke 5:16, Luke 6:12 |
| అతడు మిక్కిలి ఆకలిగొని భోజనము చేయగోరెను ఇంటివారు సిద్ధము చేయుచుండగా, అతడు పరవశుడై, | 10 | And he became very hungry, and would have eaten: but while they made ready, he fell into a **trance**, Rev 1:10 |
| ఆకాశము తెరువబడుటయు నాలుగు చెంగులు పట్టి, దింపబడిన పెద్ద దుప్పటి వంటి ఒక విధమైన పాత్ర భూమిమీదికి దిగి వచ్చుటయు చూచెను. | 11 | And saw heaven opened, and a certain vessel descending upon him, as it had been a great sheet knit at the four corners, and let down to the earth: |
| అందులో, భూమియందుండు సకల విధములైన చతుష్పాద జంతువులును ప్రాకు పురుగులును ఆకాశ పక్షులును | 12 | Wherein were all manner of fourfooted beasts of the earth, and wild beasts, and creeping things, and fowls of the air. |
| యుండెను. అప్పుడు - పేతురూ, నీవు లేచి చంపుకొని తినుమని ఒక శబ్దము అతనికి వినబడెను. | 13 | And there came a voice to him, Rise, Peter; kill, and eat. |
| అయితే పేతురు - వద్దు ప్రభువా, నిషిద్ధమైనవి అపవిత్రమైన దేదైనను నేనెన్నడును తినలేదని చెప్పగా - | 14 | But Peter said, Not so, Lord; for I have never eaten any thing that is common or unclean. |
| దేవుడు పవిత్రముచేసిన వాటిని నీవు నిషిద్ధమైన వాటినిగా ఎంచవద్దని మరల రెండవమారు ఆశబ్దము అతనికివినబడెను | 15 | And the voice spake unto him again the second time, What God hath cleansed, that call not thou common. |
| ఈలాగు ముమ్మారు జరిగెను. వెంటనే ఆ పాత్ర ఆకాశమున కెత్తబడెను. | 16 | This was done thrice: and the vessel was received up again into heaven. |
| పేతురు తనకు కలిగిన దర్శనమేమై యుండెనో అని తనలో తనకు ఎటు తోచకయుండగా, కొర్నేలి పంపిన మనుష్యులు సీమోను ఇల్లు యేదని విచారించి తెలిసికొని వాకిట నిలిచి | 17 | Now while Peter doubted in himself what this vision which he had seen should mean, behold, the men which were sent from Cornelius had made enquiry for Simon's house, and stood before the gate, |
| యింటి వారిని పిలిచి పేతురు అను మారుపేరుగల సీమోను ఇక్కడ దిగియున్నాడా? అని అడిగిరి. | 18 | And called, and asked whether Simon, which was surnamed Peter, were lodged there. |

| | | |
|---|---|---|
| పేతురు ఆ దర్శనమును గూర్చి యోచించుచుండగా ఆత్మ - ఇదిగో ముగ్గురు మనుష్యులు నిన్ను వెదకు చున్నారు. | 19 | While Peter thought on the vision, the Spirit said unto him, Behold, three men seek thee. |
| నీవు లేచి క్రిందికి దిగి సందేహింపక వారితో కూడ వెళ్ళుము. నేను వారిని పంపియున్నానని అతనితో చెప్పెను. | 20 | Arise therefore, and get thee down, and go with them, doubting nothing: for I have sent them. |
| పేతురు ఆ మనుష్యుల యొద్దకు దిగివచ్చి - ఇదిగో మీరు వెదకువాడను నేనే మీరు వచ్చిన కారణమేమని అడిగెను. | 21 | Then Peter went down to the men which were sent unto him from Cornelius; and said, Behold, I am he whom ye seek: what is the cause wherefore ye are come? |
| అందుకు వారు,- నీతిమంతుడును - దేవునికి భయపడు వాడును యూదజనులందరి వలన మంచిపేరు పొందిన వాడునైన శతాధిపతియగు కొర్నేలీయను ఒక మనుష్య దున్నాడు, అతడు నిన్ను తన ఇంటికి పిలువనంపించి నీవు చెప్పు మాటలు వినవలెనని పరిశుద్ధ దూత వలన బోధింపబడెనని చెప్పిరి. | 22 | And they said, Cornelius the centurion, a just man, and one that feareth God, and of good report among all the nation of the Jews, was warned from God by an holy angel to send for thee into his house, and to hear words of thee. |
| అప్పుడతడు వారిని లోపలికి పిలిచి ఆతిథ్య మిచ్చెను. మరునాడు అతడు లేచి వారితో కూడ బయలుదేరెను. యొప్పే వారైన కొందరు సహోదరులును వారితో కూడ వెళ్ళిరి. | 23 | Then called he them in, and lodged them. And on the morrow Peter went away with them, and certain brethren from Joppa accompanied him. |
| మరునాడు వారు కైసరయలో ప్రవేశించిరి. అప్పుడు కొర్నేలి తన బంధువులను ముఖ్య స్నేహితులను పిలిపించి వారికొరకు కనిపెట్టుకొని యుండెను. | 24 | And the morrow after they entered into Caesarea. And Cornelius waited for them, and he had called together his kinsmen and near friends. |
| పేతురు లోపలికి రాగా, కొర్నేలి అతనిని ఎదుర్కొని, అతని పాదములమీద పడి నమస్కారము చేసెను. | 25 | And as Peter was coming in, Cornelius met him, and fell down at his feet, and worshipped him. |
| అందుకు పేతురు - నీవు లేచి నిలువుము, నేను కూడ నరుడనే అని అతనికి చెప్పి లేవనెత్తి, | 26 | But Peter took him up, saying, Stand up; I myself also am a man. |
| అతనితో మాటలాడుచు లోపలికివచ్చి అనేకులు కూడి యుండుట చూచెను. అప్పుడతడు, అన్యజాతి వానితో | 27 | And as he talked with him, he went in, and found many that were come together. |
| సహవాసము చేయుటయైనను, అట్టి వానిని ముట్టుకొనుట యైనను యూదునికి ధర్మము కాదని మీకు తెలియును. అయితే ఏ మనుష్యుడును నిషేదింప దగిన వాడనియైనను అపవిత్రుడనియైనను చెప్పకూడదని దేవుడు నాకు చూపించి యున్నాడు. | 28 | And he said unto them, Ye know how that it is an unlawful thing for a man that is a Jew to keep company, or come unto one of another nation; but God hath shewed me that I should not call any man common or unclean. |
| కాబట్టి నన్ను పిలిచినప్పుడు అడ్డమేమియు చెప్పక వచ్చితిని గనుక, ఎందు నిమిత్తము నన్ను పిలువనంపితిరో దానిని గూర్చి అడుగుచున్నానని వారితో చెప్పెను. | 29 | Therefore came I unto you without gainsaying, as soon as I was sent for: I ask therefore for what intent ye have sent for me? |
| అందుకు కొర్నేలి - నాలుగు దినముల క్రిందట పగలు మూడు గంటలు మొదలుకొని ఈవేళ వరకు నేను ఇంట ప్రార్థన చేయుచుండగా, ప్రకాశమానమైన వస్త్రములు ధరించిన వాడొకడు నా యెదుట నిలిచి | 30 | And Cornelius said, Four days ago I was fasting until this hour; and at the ninth hour I prayed in my house, and, behold, a man stood before me in bright clothing, |
| కొర్నేలీ, నీ ప్రార్థన వినబడెను నీ ధర్మకార్యములు దేవుని సముఖమందు జ్ఞాపకముంచబడి యున్నవి గనుక నీవు | 31 | And said, Cornelius, thy prayer is heard, and thine alms are had in remembrance in the sight of God. |
| యొప్పేకు వర్తమానము పంపి, పేతురు అను మారుపేరు గల సీమోనును పిలిపించుము అతడు సముద్రపు దరినున్న చర్మకారుడైన సీమోను యింట దిగియున్నాడని నాతో చెప్పెను | 32 | Send therefore to Joppa, and call hither Simon, whose surname is Peter; he is lodged in the house of one Simon a tanner by the sea side: who, when he cometh, shall speak unto thee. |
| వెంటనే నిన్ను పిలిపించితిని నీవు వచ్చినది మంచిది. ప్రభువు నీకు ఆజ్ఞాపించినవన్నియు వినుటకై ఇప్పుడు మేమందరము దేవుని ఎదుట ఇక్కడ కూడి యున్నామని చెప్పెను. | 33 | Immediately therefore I sent to thee; and thou hast well done that thou art come. Now therefore are we all here present before God, to hear all things that are commanded thee of God. |

| | | |
|---|---|---|
| అందుకు పేతురు నోరు తెరచి యిట్లనెను-.దేవుడు పక్షపాతి కాదని నిజముగా గ్రహించియున్నాను. | 34 | Then Peter opened his mouth, and said, Of a truth I perceive that God is no respecter of persons: |
| ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచు కొనువానిని ఆయన అంగీకరించును. | 35 | But in every nation he that feareth him, and worketh righteousness, is accepted with him. |
| యేసుక్రీస్తు అందరికి ప్రభువు. ఆయన ద్వారా దేవుడు సమాధానకరమైన సువార్తను ప్రకటించి ఇశ్రాయేలీయులకు | 36 | The word which God sent unto the children of Israel, preaching peace by Jesus Christ: (he is Lord of all:) |
| పంపిన వర్తమానము మీరెరుగుదురు. యోహాను బాప్తిస్మము ప్రకటించిన తరువాత గలిలయ మొదలుకొని యూదయ యందంతట ప్రసిద్ధమైన సంగతి మీకు తెలియును | 37 | That word, I say, ye know, which was published throughout all Judaea, and began from Galilee, after the **baptism** which John preached; Matt 3:6, John 1:25, John 3:23, Acts 1:5, Acts 19:4 |
| అదేదనగా, దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడాయనకు తోడై యుండెను గనుక ఆయన మేలు చేయుచు అపవాది చేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించు | 38 | How God anointed Jesus of Nazareth with the Holy Ghost and with power: who went about doing good, and healing all that were oppressed of the devil; for God was with him. |
| చుండెను. ఆయన యూదుల దేశమందును, యెరూషలేము నందును చేసిన వాటికన్నిటికిని మేము సాక్షులము. ఆయనను వారు మ్రానున వ్రేలాడ దీసి చంపిరి. | 39 | And we are witnesses of all things which he did both in the land of the Jews, and in Jerusalem; whom they slew and hanged on a tree: |
| దేవుడాయనను మూడవదినమున లేపి ప్రజలకందరికి కాక, | 40 | Him God raised up the third day, and shewed him openly; |
| దేవునిచేత ముందుగా ఏర్పరచబడిన సాక్షులకే అనగా ఆయన మృతులలోనుండి లేచిన తరువాత ఆయనతో కూడ అన్నపాన ములు పుచ్చుకొనిన మాకే ఆయన ప్రత్యక్షముగా కనబడునట్లు అనుగ్రహించెను. | 41 | Not to all the people, but unto witnesses chosen before God, even to us, who did eat and **drink** with him after he rose from the dead. Matt 26:29 |
| ఇదియునుగాక దేవుడు సజీవులకును మృతులకును న్యాయాధిపతినిగా నియమించినువాడు ఈయనే యని ప్రజలకు ప్రకటించి దృఢసాక్ష్యమీయవలెనని మాకు ఆజ్ఞాపించెను. | 42 | And he commanded us to preach unto the people, and to testify that it is he which was ordained of God to be the Judge of **quick** and dead. |
| ఆయనయందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాప క్షమాపణ పొందునని ప్రవక్త లందరు ఆయనను గూర్చి సాక్ష్య మిచ్చుచున్నారనెను. | 43 | To him give all the prophets witness, that through his name whosoever believeth in him shall receive remission of sins. |
| పేతురు ఈ మాటలు ఇంకా చెప్పుచుండగా, అతని బోధ విన్నవారందరి మీదను పరిశుద్ధాత్మ దిగెను. | 44 | While Peter yet spake these words, the Holy Ghost fell on all them which heard the word. |
| సున్నతి పొందిన వారిలో పేతురుతో కూడ వచ్చిన విశ్వాసులందరు, పరిశుద్ధాత్మ వరము అన్యజనులమీద సహితము కుమ్మరింపబడుట చూచి విభ్రాంతి నొందిరి. | 45 | And they of the circumcision which believed were astonished, as many as came with Peter, because that on the **Gentiles** also was poured out the gift of the Holy Ghost. |
| ఏలయనగా వారు భాషలతో మాటలాడుచు దేవుని ఘనపరచు చుండగా వినిరి. అందుకు పేతురు, మనవలె | 46 | For they heard them speak with tongues, and magnify God. Then answered Peter, |
| పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తిస్మము పొందకుండ ఎవడైనను నీళ్ళకు ఆటంకము చేయగలడా? యని చెప్పి | 47 | Can any man forbid water, that these should not be baptized, which have received the Holy Ghost as well as we? |
| యేసుక్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను. తరువాత కొన్ని దినములు తమ యొద్ద ఉండుమని వారతనిని వేడుకొనిరి. | 48 | And he commanded them to be baptized in the name of the Lord. Then prayed they him to tarry certain days. |